# యెషయా 66వ అధ్యాయము

యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు ఆకాశము నా సింహాసనము
భూమి నా పాదపీఠముమీరు నా నిమిత్తము కట్టనుద్దేశించు ఇల్లు ఏపాటిది?
నాకు విశ్రమస్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏపాటిది?
2 అవన్నియు నా హస్తకృత్యములు అవి నా వలన కలిగినవి యెహోవా సెలవిచ్చుచున్నాడు
ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకుచుండునో
వానినే నేను దృష్టించుచున్నాను
3 ఎద్దును వధించువాడు నరుని చంపువానివంటివాడే గొఱ్ఱెపిల్లను బలిగా అర్పించువాడు కుక్క మెడను
విరుచువానివంటివాడే నైవేద్యము చేయువాడు పందిరక్తము అర్పించువాని వంటివాడే
ధూపము వేయువాడు బొమ్మను స్తుతించువానివంటివాడే వారు తమకిష్టమైనట్లుగా త్రోవలను
ఏర్పరచుకొనిరి. వారి యసహ్యమైన పనులు తమకే యిష్టముగా ఉన్నవి
4 నేను పిలిచినప్పుడు ఉత్తరమిచ్చువాడొకడును లేక పోయెను. నేను మాటలాడినప్పుడు వినువాడొకడును
లేకపోయెను. నా దృష్టికి చెడ్డదైనదాని చేసిరి. నాకిష్టము కానిదాని కోరుకొనిరి
కావున నేనును వారిని మోసములో ముంచుదును. వారు భయపడువాటిని వారిమీదికి రప్పించెదను
5 యెహోవా వాకయమునకు భయపడువారలారా, ఆయన మాట వినుడి. మిమ్మును ద్వేషించుచు నా
నామమునుబట్టి మిమ్మును త్రోసివేయు మీ స్వజనులు –మీ సంతోషము మాకు కనబడునట్లు
యెహోవా మహిమనొందునుగాక అని చెప్పుదురు. వారే సిగ్గునొందుదురు
6 ఆలకించుడి, పట్టణములో అల్లరిధ్వని పుట్టుచున్నది. దేవాలయమునుండి శబ్ధము వినబడుచున్నది
తన శత్రువులకు ప్రతికారము చేయుచుండు యెహోవా శబ్ధము వినబడుచున్నది
7 ప్రసవవేదన పడకమునుపు ఆమె పిల్లను కనినది. నొప్పులు తగులకమునుపు మగపిల్లను కనినది
8 అట్టివార్త యెవరు వినియుండిరి? అట్టి సంగతులు ఎవరు చూచిరి? ఒక జనమును కనుటకు ఒకనాటి
ప్రసవవేదన చాలునా? ఒక్క నిమిషములో ఒక జనము జన్మించునా? సీయోనునకు ప్రసవవేదన
కలుగగానే ఆమె బిడ్డలును కనెను
9 నేను ప్రసవవేదన కలుగజేసి కనిపింపక మానెదనా? అని యెహోవా అడుగుచున్నాడు
పుట్టించువాడనైన నేను గర్భమును మూసెదనా? అని నీ దేవుడడుగుచున్నావు
10 యెరూషలేమును ప్రేమించువారలారా, మీరందరు ఆమెతో సంతోషించుడి ఆనందించుడి
ఆమెనుబట్టి దుఃఖించువారలారా, మీరందరు ఆమెతో ఉత్సహించుడి
11 ఆదరణకరమైన ఆమె స్తన్యమును మీరు కుడిచి తృప్తి నొందెదరు. ఆమె మహిమాతిశయము
అనుభవించుచు ఆనందించెదరు

12 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు -ఆలకించుడి, నదివలె సమాధానమును ఆమెయొద్దకు
పారజేయుదును. మీరు జనముల ఐశ్వర్యము అనుభవించునట్లు ఒడ్డుమీద పొర్లిపారు
జలప్రవాహమువలె మీయొద్దకు దానిని రాజేతును మీరు చంకను ఎత్తికొనబడెదరు
మోకాళ్లమీద ఆడింపబడెదరు.
13 ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్ము ఆదరించెదను. యెరూషలేములోనే మీరు
ఆదరింపబడెదరు
14 మీరు చూడగా మీ హృదయము ఉల్లసించును. మీ యెముకలు లేతగడ్డివలె బలియును
యెహోవా హస్తబలము ఆయన సేవకుల యెడల కనుపరచబడును. ఆయన తన శత్రువుల యెడల
కోపము చూపును
15 ఆలకించుడి మహాకోపముతో ప్రతికారము చేయుటకును, అగ్నిజ్వాలలతో గద్దించుటకును
యెహోవా అగ్నిరూపముగా వచ్చుచున్నాడు. ఆయన రథములు తుపానువలె త్వరపడుచున్నవి
16 అగ్నిచేతను తన ఖడ్గముచేతను శరీరులందరితో ఆయన వ్యాజ్యెమాడును. యెహోవాచేత అనేకులు
హతులవుదురు
17 తోటలోనికి వెళ్లవలెనని మధ్య నిలుచుని యొకని చూచి తమ్ము ప్రతిష్ఠించుకొనుచు పవిత్రపరచు
కొనుచున్నవారై పందిమాంసమును హేయవస్తువును పందికొక్కులను తినువారును
ఒకడును తప్పకుండ నశించెదరు. ఇదే యెహోవా వాక్కు
18 వారి క్రియలు వారి తలంపులు నాకు తెలిసేయున్నవి. అప్పుడు సమస్త జనములను ఆయా భాషలు
మాటలాడువారిని సమకూర్చెదను. వారు వచ్చి నా మహిమను చూచెదరు
19 నేను వారియెదట ఒక సూచకక్రియను జరిగించెదను వారిలో తప్పించుకొనినవారిని విలుకాండ్రైన తర్షీషు
పూలు లూదు అను జనుల యొద్దకును తుబాలు యావాను నివాసులయొద్దకును నేను పంపెదను. నన్ను
గూర్చిన సమాచారము విననట్టియు నా మహిమను చూడనట్టియు
దూరద్వీపవాసులయొద్దకు వారిని పంపెదను. వారు జనములలో నా మహిమను ప్రకటించెదరు
20 ఇశ్రాయేలీయులు పవిత్రమైన పాత్రలో నైవేద్యమును యెహోవా మందిరములోనికి తెచ్చునట్లుగా
గుఱ్ఱములమీదను రథములమీదను డోలీలమీదను కంచరగాడిదలమీదను ఒంటెలమీదను
ఎక్కించి, సర్వజనములలోనుండి నాకు ప్రతిష్ఠిత పర్వతమగు యెరూషలేమునకు
మీ స్వదేశీయులను యెహోవాకు నైవేద్యముగా వారు తీసికొనివచ్చెదరని యెహోవా సెలవిచ్చుచున్నాడు
21 మరియు యాజకులుగాను లేవీయులుగాను ఉండుటకై నేను వారిలో కొందరిని ఏర్పరచుకొందును
అని యెహోవా సెలవిచ్చుచున్నాడు మరియు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు-
22 నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియులయముకాక నా సన్నిధిని నిలుచునట్లు
నీ సంతతియు నీ నామమును నిలిచియుండును. ఇదే యెహోవా వాక్కు
23 ప్రతి అమావాస్య దినముననుప్రతి విశ్రాంతి దినముననను, నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు

వచ్చెదరు. అని యెహోవా సెలవిచ్చుచున్నాడు
24 వారు పోయి నా మీద తిరుగుబాటు చేసినవారి కళేబరములను తేరి చూచెదరు. వాటి పురుగు చావదు
వాటి అగ్ని ఆరిపోదు. అవి సమస్త శరీరులకు హేయముగా ఉండును

# Isaiah 66

1Thus saith the LORD, The heaven is my throne, and the earth is my footstool: where is the house that ye build unto me? and where is the place of my rest?

2For all those things hath mine hand made, and all those things have been, saith the LORD: but to this man will I look, even to him that is poor and of a contrite spirit, and trembleth at my word.

3He that killeth an ox is as if he slew a man; he that sacrificeth a lamb, as if he cut off a dog's neck; he that offereth an oblation, as if he offered swine's blood; he that burneth incense, as if he blessed an idol. Yea, they have chosen their own ways, and their soul delighteth in their abominations.

4I also will choose their delusions, and will bring their fears upon them; because when I called, none did answer; when I spake, they did not hear: but they did evil before mine eyes, and chose that in which I delighted not.

5Hear the word of the LORD, ye that tremble at his word; Your brethren that hated you, that cast you out for my name's sake, said, Let the LORD be glorified: but he shall appear to your joy, and they shall be ashamed.

6A voice of noise from the city, a voice from the temple, a voice of the LORD that rendereth recompence to his enemies.

7Before she travailed, she brought forth; before her pain came, she was delivered of a man child.

8Who hath heard such a thing? who hath seen such things? Shall the earth be made to bring forth in one day? or shall a nation be born at once? for as soon as Zion travailed, she brought forth her children.

9Shall I bring to the birth, and not cause to bring forth? saith the LORD: shall I cause to bring forth, and shut the womb? saith thy God.

10Rejoice ye with Jerusalem, and be glad with her, all ye that love her: rejoice for joy with her, all ye that mourn for her:

11That ye may suck, and be satisfied with the breasts of her consolations; that ye may milk out, and be delighted with the abundance of her glory.

12For thus saith the LORD, Behold, I will extend peace to her like a river, and the glory of the Gentiles like a flowing stream: then shall ye suck, ye shall be borne upon her sides, and be dandled upon her knees.

13As one whom his mother comforteth, so will I comfort you; and ye shall be comforted in Jerusalem.

14And when ye see this, your heart shall rejoice, and your bones shall flourish like an herb: and the hand of the LORD shall be known toward his servants, and his indignation toward his enemies.

15For, behold, the LORD will come with fire, and with his chariots like a whirlwind, to render his anger with fury, and his rebuke with flames of fire.

16For by fire and by his sword will the LORD plead with all flesh: and the slain of the LORD shall be many.

17They that sanctify themselves, and purify themselves in the gardens behind one tree in the midst, eating swine's flesh, and the abomination, and the mouse, shall be consumed together, saith the LORD.

18For I know their works and their thoughts: it shall come, that I will gather all nations and tongues; and they shall come, and see my glory.

19And I will set a sign among them, and I will send those that escape of them unto the nations, to Tarshish, Pul, and Lud, that draw the bow, to Tubal, and Javan, to the isles afar off, that have not heard my fame, neither have seen my glory; and they shall declare my glory among the Gentiles.

20And they shall bring all your brethren for an offering unto the LORD out of all nations upon horses, and in chariots, and in litters, and upon mules, and upon swift beasts, to my holy mountain Jerusalem, saith the LORD, as the children of Israel bring an offering in a clean vessel into the house of the LORD.

21And I will also take of them for priests and for Levites, saith the LORD.

22For as the new heavens and the new earth, which I will make, shall remain before me, saith the LORD, so shall your seed and your name remain.

23And it shall come to pass, that from one new moon to another, and from one sabbath to another, shall all flesh come to worship before me, saith the LORD.

24And they shall go forth, and look upon the carcases of the men that have transgressed against me: for their worm shall not die, neither shall their fire be quenched; and they shall be an abhorring unto all flesh.